TELUGU NEWS TIMES
# తెలుగు న్యూస్ టైమ్స్
జాతీయ దిన పత్రిక
9043514736, 9840467131




చెన్నై సంపుటి : 03 సంచిక : 345 శనివారం 12 ఏప్రిల్ 2025 ఎడిటర్ : సిహెచ్. ముకుందరావు పేజీలు : 04 వేల : 03 ONLINE E- PAPER

# తీహార్ జైలుకు రాణా

- ప్రత్యేక విమానంలో యుఎస్ నుంచి రాణా తరలింపు
- గట్టి బందోబస్తు మధ్య పాలం విమానాశ్రయంలో దిగిన విమానం
- కట్టుదిట్టమైన భద్రత మధ్య జైలుకు
- ఎట్టకేలకు చిక్కిన ముంబై పేలుళ్ల కుట్రదారుడు



# ఒడిన చోటే గెలిచి చూపించా

- అవినీతిరహిత పాలనను చిత్తశుద్ధితో అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది
- పేదలకు మంత్రి లోకేష్ శాశ్వత ఇంటి పట్టాలు అందజేత
- తాడేపల్లిలోని మహానాడు ప్రాంతానికి చెందిన 430 మంది పేదలకు శాశ్వత పట్టాలు పంపిణీ
- బాధ, ఆవేదనతో పెరిగిన కసి నుంచే మంగళగిరి అభివృద్ధికి శ్రీకారం చుట్టా
- ఓడిన చోట నుంచే అన్ని వర్గాల ప్రజల కోసం కష్టపడ్డా
- 'నా గౌరవం, పరువు కాపాడిన మంగళగిరి ప్రజల్ని గుండెల్లో పెట్టుకుని ఏ లోటు లేకుండా చూసుకుంటా



- స్వచ్ఛతతో సహా అన్ని రంగాల్లో మంగళగిరి నియోజకవర్గాన్ని నెంబర్ 1 స్థానంలో నిలబెట్టేందుకు కలిసి కట్టుగా పని చేద్దామని పిలుపు
- మంగళగిరిలో నాలుగవ రోజు 'మన ఇల్లు-మన లోకేష్' కార్యక్రమం

## ముంబై ఉగ్రదాడి నుంచి తృటిలో తప్పించుకున్నా: అసోం సీఎం



- ఉగ్రదాదాడులు జరిగిన రోజు రాత్రిని ఎప్పటికీ మరచిపోలేను
- ఎన్ఎస్‌జీ ఆపరేషన్ ఇప్పటికీ తన కళ్ల ముందు ఉందని సామాజిక మాధ్యమం ద్వారా తెలిపిన హిమంత బిశ్వా శర్మ
- పాకిస్థాన్ మూలాలున్న రాణా ముంబై ఉగ్రదాడుల
- కుట్రదారుల్లో ఒకడు
- 2009లో అతన్ని షికాగోలో అరెస్టు చేసినప్పటికీ
- నిర్దోషిగా విడుదల
- మరో కేసులో జైలుశిక్ష పడటం, ఎన్ఐఏ అమెరికా వెళ్లి
- అతన్ని రప్పించేందుకు ప్రయత్నం
- ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు ఆయనకు 18 రోజుల జ్యుడిషియల్
- కస్టడీకి అప్పగింత



# ప్రతిపక్షాలకు కుటుంబ ప్రయోజనాలే ముఖ్యం : ప్రధాని మోదీ

- ప్రధాని మోదీ వారణాసి పర్యటన
- రూ.3,880కోట్ల విలువైన 44 గ్రామీణాభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన
- దేశానికి సేవ చేయడంలో మా ప్రభుత్వం సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ మంత్రంతో ముందుకు
- అధికారం దాహం కోసం ఆరాటపడే వారు రాత్రి, పగలు రాజకీయ ఆటలు
- ప్రతిపక్షాలు పరివార్‌కా సాథ్ పరివార్‌కా వికాస్ అనే మంత్రంతోనే వ్యవహరిస్తున్నారు
- భారత్ అభివృద్ధి, వారసత్వం అనే రెండింటితో కలిసి ముందుకు
- అందుకు కాశీనే ఒక ఉదాహరణ
- ఆయుష్మాన్ భారత్‌తో పేదలు అప్పులు చేయకుండా మెరుగైన వైద్యం

## ప్రజల ప్రాథమిక హక్కుల గురించి ఆలోచించాలి



- ఇడికి సుప్రీం కోర్టు స్పష్టీకరణ
- ఎన్ఎఎన్ స్కామ్ కేసు ఢిల్లీకి బదలీ చేయాలన్న ఇడి పిటిషన్‌పై కోర్టు ఆగ్రహం
- ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)పై కీలక వ్యాఖ్యలు చేసిన సుప్రీంకోర్టు
- ఈడీకి ప్రాథమిక హక్కులు ఉంటే- ప్రజల హక్కుల గురించి కూడా ఆలోచించాలని అసహనం వ్యక్తం
- నాగ్రిక్ అపూర్తి నిగమ్ (నాన్) కుంభకోణం కేసును ఛత్తీస్‌గఢ్ నుంచి దిల్లీకి బదిలీ చేయాలని ఈడీ అభ్యర్థన
- 'ఆర్టికల్ 32 వ్యక్తిగత హక్కులను కాపాడడానికే'

ఎన్?ఫోర్స్?మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈడీకి ప్రాథమిక హక్కులు ఉంటే- ప్రజల హక్కుల గురించి కూడా ఆలోచించాలని అసహనం వ్యక్తం చేసింది.

# మే నెల నుంచి రూ.20 వేలు : సీఎం చంద్రబాబు

- బీసీలకు అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత టీడీపీదే
- అమరావతిలో సివిల్స్ కోచింగ్ కేంద్రం
- ఉచితంగా సోలార్ ప్యానెల్స్
- నేతన్నలకు ఉచితంగా విద్యుత్
- ఇల్లు కట్టుకునే వెనుకబడిన వర్గాలకు అదనంగా రూ.50 వేలు
- త్వరలో తల్లికి వందనం
- ఉద్యోగాల్లో 33, స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించాం
- తప్పులు చేసేవారిపట్ల చండశాసనుడిగా ఉంటా
- టీడీపీకి మొదట్నుంచీ వెన్నెముక బీసీ వర్గాలే
- ఏలూరు జిల్లా వడ్లమానులో బీసీ వర్గాలతో మాట్లాడిన సీఎం చంద్రబాబు

బీసీలకు అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత టీడీపీదే అని సీఎం చంద్రబాబు అన్నారు. టీడీపీకి మొదట్నుంచీ వెన్నెముక బీసీ వర్గాలే అని చెప్పారు. బీసీల అభివృద్ధి, సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తామని, మోదీ, పవన్, తాను కలిసి వెనుకబడినవర్గాల అభ్యున్నతికి పని చేస్తున్నామని తెలిపారు. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం వడ్లమానులో బీసీ వర్గాలతో నిర్వహించిన ప్రజావేదికలో సీఎం చంద్రబాబు మాట్లాడారు.

**అమరావతిలో సివిల్స్ కోచింగ్ కేంద్రం:** కార్పొరేషన్లు పెట్టి మరీ బీసీ కులాలకు మేలు చేస్తున్నామని, ఎన్టీఆర్ హయాంలో బీసీలకు గురుకుల పాఠశాలలు వచ్చాయని గుర్తు చేశారు. మత్స్యకార కుటుంబాలకు 9 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశామని, విదేశాల్లో చదువుకునే వారికి రూ.15 లక్షలు సాయం చేస్తున్నామని అన్నారు. సివిల్స్, గ్రూప్స్ పరీక్షలు రాసే వారికి అండగా ఉన్నామని తెలిపారు. అమరావతిలో సివిల్స్ కోచింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని, బ్యాచ్‌కు 500 చొప్పున కోచింగ్ ఇస్తామని వెల్లడించారు. ఆదరణ-3 కింద ఏటా రూ.వెయ్యి కోట్లు ఖర్చు చేస్తామని పేర్కొన్నారు.



HOMOEOPATHIC CLINIC
Dr. Kolli Raju Consultant
MBS(H), M.D. (Hom)
(35 Years Experienced)
Dr. Parasa Radhamma
DHMS, M.B.S.(Homoeo)
Plot No. 137/33, 3rd Lane,
Kamaraj Nagar, 5th East Street,
Tiruvanmiyur, Near Bus Depot,
Chennai - 600 041.
Consultation Offline and Online also available
WhatsApp Number :
94443 46846



# మే నెల నుంచి రూ.20 వేలు : సీఎం చంద్రబాబు

ఉచితంగా సోలార్ ప్యానెల్స్: ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామన్న చంద్రబాబు, నేతన్నలకు ఉచితంగా విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. ఇల్లు కట్టుకునే వెనుకబడిన వర్గాలకు అదనంగా రూ.50 వేలు ఇస్తామని, ఎస్సీలకు ఇంటిపై ఏర్పాటుకు ఉచితంగా సోలార్ ప్యానెల్స్ ఇస్తున్నామన్నారు. నూజివీడు నియోజకవర్గాన్ని ఇంకా అభివృద్ధి చేయాలని పార్థసారథిని కోరుతున్నానని అన్నారు. అప్పులు చేసి అవినీతి చేస్తే ఆ సమాజానికి మనుగడ ఉండదని, అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఉందని, ఖజానాలో డబ్బు లేదని తెలిపారు. తాను చేసిన పనులు చరిత్రలో ఎప్పటికీ ఉండిపోతాయన్న చంద్రబాబు, దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని చెప్పారు.

త్వరలో తల్లికి వందనం: రూ.64 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని, దీర్ఘకాలిక వ్యాధులున్న వారికి రూ.10 వేలు, రూ.15 వేలు ఇస్తున్నామని వెల్లడించారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడ్డారంటే డ్వాక్రా సంఘాలే కారణమని, త్వరలో తల్లికి వందనం కింద ఆర్థిక సాయం చేస్తామని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా క్రమంగా జనాభా తగ్గిపోతోందని, ప్రతి కుటుంబానికీ పిల్లలే ఆస్తి అనేదాన్ని దంపతులు గుర్తించాలన్నారు. త్వరలో బీసీ సంరక్షణ చట్టం తీసుకొస్తామని చెప్పారు. టీడీపీ వచ్చాకే వెనకబడిన వర్గాలకు న్యాయం జరిగిందన్నారు.

రైతులకు విడతలవారీగా రూ.20 వేలు: ఉద్యోగాల్లో 33, స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించామని, జిల్లాల వారీగా బీసీ భవన్లకు శ్రీకారం చుట్టామని తెలిపారు. తమ ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యత వెనకబడిన వర్గాల సంక్షేమమే అని చెప్పారు. ఈ ఏడాది లక్షమంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చడమే లక్ష్యమని, రైతులకు అండగా ఉంటామని, వాణిజ్య పంటలను ప్రోత్సహిస్తామని అన్నారు. మే నెల నుంచి రైతులకు విడతలవారీగా రూ.20 వేలు ఇస్తామని వెల్లడించారు.

తప్పులు చేసేవారిపట్ల చండశాసనుడిగా ఉంటా: సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం చేస్తే అదే వారికి చివరిరోజు అని హెచ్చరించారు. తప్పులు చేసేవారి పట్ల చండశాసనుడిగా ఉంటానని, వైఎస్సార్సీపీ హయాంలో రాష్ట్రంలో స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి లేదని మండిపడ్డారు. తప్పు చేసిన వారిని శిక్షించే బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందన్నారు.

అంతకుముందు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో భాగంగా వడ్లమానులో కులవృత్తులు చేసుకునేవారి ఇళ్లకు వెళ్లి వారి సమస్యలను సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆగిరిపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులోని ప్రజావేదిక వద్దకు చేరుకుని, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత అక్కడ వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సీఎం చంద్రబాబు పరిశీలించారు.

## ముంబై ఉగ్రదాడి నుంచి తృటిలో తప్పించుకున్నా: అసోం సీఎం

న్యూఢిల్లీ: 26/11 ముంబై ఉగ్రదాడుల నిందితుడు తహవ్వుర్ రాణా ను ఎన్ఐఏ భారతదేశం తీసుకువచ్చి జ్యుడిషియల్ కస్టడీలోకి తీసుకున్న క్రమంలో ఆనాటి భయానక ఘటన, తనకు ఎదురైన అనుభవాన్ని అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వా శర్మ గుర్తుచేసుకున్నారు. 2008 నవంబర్ 26న దాడి జరిగిన రోజు తాను తాజ్ హోటల్‌లో బస చేయాల్సి ఉందని, అయితే చివరి నిమిషంలో షెడ్యూల్ మారడంతో మరో హోటల్‌లో దిగానని చెప్పారు. దీంతో తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నానని అన్నారు. అప్పట్లో హిమంత బిశ్వ శర్మ కాంగ్రెస్‌లో ఉన్నారు. ఉగ్రదాడులు జరిగిన రోజు రాత్రిని ఎప్పటికీ మరచిపోలేనని, ఎన్ఎస్‌జీ ఆపరేషన్ ఇప్పటికీ తన కళ్ల ముందు ఉందని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో శర్మ తెలిపారు. కర్మ సిద్ధాంతం ప్రకారం ఈ దాడి వెనుకనున్న కుట్రదారులందరికీ ఏదో ఒకరోజు శిక్షపడుతుందని అన్నారు. పదహారేళ్ల తర్వాత తహవ్వుర్ రాణాను భారత్‌లో చూస్తుంటే న్యాయవ్యవస్థపై ధీమా పెరుగుతోందని, కేంద్రంలో బలమైన నాయకత్వం ఉంటే ఇండియాపై దాడి చేయాలంటే ముష్కరులు ఒకటికి రెండు సార్లు ఆలోచిస్తారని అన్నారు. పాకిస్థాన్ మూలాలున్న రాణా ముంబై ఉగ్రదాడుల కుట్రదారుల్లో ఒకడిగా ఉన్నాడు. 2009లో అతన్ని షికాగోలో అరెస్టు చేసినప్పటికీ నిర్దోషిగా విడుదలయ్యారు. ఆ తర్వాత మరో కేసులో జైలుశిక్ష పడటం, ఎన్ఐఏ అమెరికా వెళ్లి అతన్ని రప్పించేందుకు ప్రయత్నం చేయడం జరిగింది. ఎట్టకేలకు ట్రంప్ సర్కార్ అతన్ని అప్పగించేందుకు అంగీకరించడంతో ఎన్ఐఏ అధికారులు గురువారంనాడు భారత్ తీసుకువచ్చారు. ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు ఆయనకు 18 రోజుల జ్యుడిషియల్ కస్టడీకి అప్పగించింది.

# ఓడిన చోటే గెలిచి చూపించా

అవినీతిరహిత పాలనను చిత్తశుద్ధితో అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. మంగళగిరిలో నాలుగవ రోజు 'మన ఇల్లు-మన లోకేష్' కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పేదలకు మంత్రి లోకేష్ శాశ్వత ఇంటి పట్టాలు అందజేశారు. భోజన విరామం అనంతరం తాడేపల్లిలోని మహానాడు ప్రాంతానికి చెందిన 430 మంది పేదలకు శాశ్వత పట్టాలు పంపిణీ చేశారు. దీంతో ఈరోజు మొత్తం 1030 పేద కుటుంబాలకు శాశ్వత ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బాధ, ఆవేదనతో పెరిగిన కసి నుంచే మంగళగిరి అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. మంగళగిరిలో గెలవలేని వాడివి ఇంకేం మాట్లాడతావ్ అని ఎగతాళి చేశారని.. కొడుకుని కూడా గెలిపించుకోలేకపోయాడని చంద్రబాబును అవమానించారని అన్నారు. ఓడిన చోట నుంచే అన్ని వర్గాల ప్రజల కోసం కష్టపడ్డానని తెలిపారు. 91వేల మెజారిటీతో గెలిపించిన ప్రజలు తనపై ఇంకా బాధ్యత పెంచారన్నారు. 'నా గౌరవం, పరువు కాపాడిన మంగళగిరి ప్రజల్ని గుండెల్లో పెట్టుకుని ఏ లోటు లేకుండా చూసుకుంటా' అని స్పష్టం చేశారు. వెయ్యి కోట్ల రూపాయల ఆస్తిని మంగళగిరి ప్రజలకు ఆస్తిగా పంచుతున్నామన్నారు. స్వచ్ఛతతో సహా అన్ని రంగాల్లో మంగళగిరి నియోజకవర్గాన్ని నెంబర్ 1 స్థానంలో నిలబెట్టేందుకు కలిసి కట్టుగా పని చేద్దామని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు. కాగా.. శుక్రవారం ఉదయం రత్నాలచెరువుకు చెందిన 600 మంది పేదలకు శాశ్వత పట్టాలు పంపిణీ చేశారు మంత్రి లోకేష్. ఆపై మాట్లాడుతూ.. లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ పేరిట నూతన విద్యా విధానానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. అత్యున్నత ప్రమాణాలతో తొలి ప్రభుత్వ లీప్ పాఠశాలను మంగళగిరిలో ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఎన్డీఏ కూటమి ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని ఓ క్రమపద్ధతిలో నెరవేరుస్తోందన్నారు. ఇచ్చిన ప్రతీ హామీ నిలబెట్టుకుంటూ మీ లోకేష్ మీ ముందు నిలబడుతున్నారన్నారు. మంగళగిరి మంజూరైన ఆంధ్రప్రదేశ్‌లో తొలి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి 13న శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్షంలో ఉండగానే మంగళగిరి కోసం సొంత ఖర్చులతో 26 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తే.. అధికారంలో ఉండగా ఇంకెంత చేయగలనో ఆలోచించాలన్నారు. మంగళగిరిలో పోటీ చేయాలని 2019లో తీసుకున్న నిర్ణయం జీవితాన్నే మార్చేసిందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# తీహార్ జైలుకు రాణా

న్యూఢిల్లీ : ముంబై ఉగ్రదాడుల కేసు నిందితుడు తహవూర్ హుస్సేన్ రాణాను దేశానికి తీసుకువచ్చే ప్రక్రియ పూర్తయింది. ఈ విషయంపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) గురువారం అధికారిక ప్రకటన వెలువరించింది. రాణాను విజయవంతంగా భారత్‌కు తీసుకువచ్చామని , అరెస్టు చేసి, తీహార్ జైలుకు ముందుగా తరలించామని ఎన్ఐఎ తెలిపింది. జైలు నుంచే వీడియో కాన్ఫరెన్స్ ద్వా రా రాణాను ఎన్ఐఎ కోర్టులో హాజరుపర్చారు. తీహార్ జైలులోని హై సెక్యూరిటీ విభాగంలోనే ఇకపై ఆయన వి చారణ జరుగుతుంది.

ఇక ఆయనపై సమగ్ర విచారణకు రంగం సిద్ధం అయింది. 2008 నాటి ముంబై నరమేధం ఘటనలో ఇప్పుడు దర్యాప్తు సంస్థలు నిర్ణీత లక్షం చేరుకున్నాయని ఎటువంటి ప్రతిబంధకాలు తలెత్తలేదని ప్రకటనలో వివరించారు. అమెరికాలో ఉంటున్న రాణాను చట్టపరమైన అవరోధాలు తొలిగిన తరువాత ప్రత్యేక విమానంలో ఇక్కడి పాలంవిమానాశ్రయానికి తీసుకువచ్చారు.

కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రత్యేక బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో తీసుకువెళ్లారు. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తీసుకున్న చొరవ ఫలితం ఇది. ఈ విషయంలో తమతో పాటు అమెరికాకు చెందిన న్యాయశాఖ, యుఎస్ స్కై మార్షల్, ఇతర దర్యాప్తు సంస్థలు కీలక పాత్ర పోషించాయని వివరించారు. అమెరికా ఉన్నతాధికారులు కూడా తగు విధంగా స్పందించారు. మొత్తం మీద ఆపరేషన్ సక్సెస్ , ఇక విచారణ పరిధి ఉందని తెలిపారు. ఢిల్లీలో రాణాను ముందుగా ఎక్కడికి తరలిస్తారనేది ఎన్ఐఎ కానీ ఇతర సంస్థలు కానీ వెల్లడించలేదు. రాణా ఢిల్లీకి చేరుకున్నాడని తెలియగానే స్థానిక పాటియాలా కోర్టు వద్ద హడావిడి నెలకొంది. సీనియర్ అడ్వకేట్ దయాన్ కృష్ణన్, ప్రత్యేక పిపి నరేందర్ మాన్ ఎన్ఐఎ తరఫున వాదన విన్పించేందుకు న్యాయస్థానానికి వచ్చారు. పాటియాల కోర్టు వద్ద విలేకరులను పోలీసు బలగాలు అనుమతించలేదు. కనీసం ఫోటోలు కూడా తీసుకోనివ్వలేదు.

**ప్రధాని మోడీ దౌత్యం ..ట్రంప్ ప్రకటన**

ప్రధాని నరేంద్ర మోడీ ఈ ఏడాది ఫిబ్రవరిలో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు రాణా తరలింపు , అప్పగింత విషయాన్ని ట్రంప్ వద్ద ప్రస్తావించారు. తరువాత ఈ విషయంపై కదలిక ఏర్పడింది. ఫిబ్రవరి 14వ తేదీన జరిగిన సంయుక్త విలేకరుల సమావేశంలో రాణా అప్పగింతకు తాము అంగీకరిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. దీనితో ఆయన భారత్ రప్పింత ఏర్పాట్లు జరిగాయి. అమెరికా, ఇండియా సంబంధిత నేరస్తుల తరలింపు చట్టం పరిధిలో భాగంగా రాణా తరలింపు జరిగింది. అప్పటివరకూ లాస్ ఏంజెల్స్‌లోని మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్‌లో ఉన్న రాణాను తరలించారు. భారత్‌లో చట్ట ప్రక్రియను ఎదుర్కొనేందుకు రాణాను భారత్‌కు అప్పగిస్తున్నామని అప్పట్లో ట్రంప్ తెలిపారు. ఈ పరిణామం మోడీ దౌత్య విజయంగా మారింది. తనను భారత్‌కు అప్పగించరాదని న్యాయపరంగా న్న అవకాశాలన్నింటిని రాణా వాడుకున్నారు. హెబియస్ కార్పస్ పిటిషన్ కూడా వేశారు. అయితే అన్ని కూడా తిరస్కరణకు గురయ్యాయి.

**లష్కరే, హర్కతుల్‌తో లింక్‌లు**

రాణాకు నిషేధిత లష్కరే తోయిబా, హర్కతుల్ జిహాదీ ఇస్లామీ నేత అయిన డేవిడ్ కోల్‌మెన్ హెడ్లీతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. లష్కరే, హర్కతుల్ సంస్థలను భారతదేశం ఉగ్రవాద సంస్థలుగా నిర్ధారించింది. ముంబై ఉగ్రవాద దాడులలో మొత్తం 166 మంది దుర్మరణం చెందారు. వీరిలో అమెరికా, బ్రిటన్ , ఇజ్రాయెల్ జాతీయులు కూడా ఉన్నారు. అప్పట్లో ఈ ఉగ్రదాడి భయానక ఘటనగా మారింది. 10 మంది పాకిస్థానీ జాతీయులతో కూడిన ఉగ్రవాదుల బృందం జనవాసాలను టార్గెట్ చేసుకుని దాడులకు దిగింది. ఇందులో రాణా కూడా ఉన్నారు. రాణా పాకిస్థానీ జాతీయుడు అని భారత దర్యాప్తు సంస్థలు తెలిపాయి. అయితే ఇప్పుడు రాణా తరలింపు నేపథ్యంలో పాకిస్థాన్ స్పందించింది. రాణాతో తమకు సంబంధం లేదని, అంతకు ముందెప్పుడో ఆయన పౌరుడు కావచ్చు. అయితే ఆయన కెనడాకు వెళ్లాడు.

తిరిగి పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోలేదు. ఇక పాకిస్థానీ పాస్‌పోర్టు ఆయనకు ఉందనే విషయంపై స్పందిస్తూ ఇది అధికారిక పాస్‌పోర్టు కాదని, ఇక దీనిపై మాట్లాడేందుకు ఏమీ లేదని పాక్ విదేశాంగశాఖ గురువారం అధికారిక ప్రకటన వెలువరించింది. అయితే రాణా గతంలో పాకిస్థాన్ సైన్యం వైద్య విభాగంలో పనిచేశాడు. 1990లో గుట్టుచప్పుడు కాకుండా కెనడాకు తరలివెళ్లాడు. అక్కడ సొంతంగా కన్సల్టెన్సీ సంస్థను ఏర్పాటు చేసుకున్నాడు. తరువాత అమెరికాలోని చికాగోకు వెళ్లి తమ కార్యకలాపాలు సాగించారని నిర్ధారణ అయింది. వీసా కన్సల్టెన్సీ సంస్థ ద్వారానే రాణా అప్పట్లో కీలక ఉగ్రవాది రాణా భారత్‌లో ఉగ్రదాడులు నిర్వహించుకునేందుకు వెన్నుదన్నుగా నిలిచాడు. భారత్‌లో పలు చోట్ల తమ దాడులకు రాణా మారువేషాలలో భారత్‌లో పర్యటించారు. ఉత్తరప్రదేశ్‌లోని హపూర్, ఆగ్రా, ఢిల్లీ, కొచ్చి , అహ్మదాబాద్, ముంబైలలో పర్యటించి దాడికి అనువైన కేంద్రంగా వాణిజ్య రాజధాని ముంబైని ఎంచుకున్నట్లు దర్యాప్తు సంస్థలు నిర్ధారించాయి

. భార్య సమ్రాజ్ రాణా అక్తర్‌తో కలిసి 2008లోనే ఆయన భారత్‌లో పర్యటించినట్లు వెల్లడైంది. ఈ క్రమంలోనే అతి తెలివిగా తన దాడులకు వ్యూహరచన చేసుకున్నాడు. ఈ పనిలో ఆయనకు పాకిస్థాన్ తోడ్పాటు అందించింది. ఇక రాణా విచారణ ఎక్కడ జరుగుతుందనేది స్పష్టం కాలేదు. ఎన్ఐఎ కోర్టు పరిధిలోనే జరుగుతుందని భావించారు. కానీ ప్రత్యేక సెల్ ఏర్పాటు కానుందనే వార్తలు వెలువడ్డాయి. రాణా సంబంధిత పాస్‌పోర్టులు ఇతర కీలక పత్రాల సమగ్ర పరిశీలన జరుగుతుంది. ఇక విచారణ తరువాత ప్రత్యేకించి పాకిస్తాన్ నుంచి అందిన సాయం విషయంపై ఆరా తీస్తారు. రాణా పాకిస్థాన్‌లోని పంజాబ్‌లోని చిచావత్నిలో 1961 జనవరిలో జన్మించారు, వృత్తిరీత్యా వైద్యుడు. కెనడా పౌరసత్వం కూడా పొందాడు. తరువాత ఎక్కువగా చికాగోలో నివసించేవాడు.

# ప్రజల ప్రాథమిక హక్కుల గురించి ఆలోచించాలి

నాగ్రిక్ అపూర్తి నిగమ్ (నాన్) కుంభకోణం కేసును ఛత్తీస్‌గఢ్ నుంచి దిల్లీకి బదిలీ చేయాలని ఈడీ చేసిన అభ్యర్థనను అత్యున్నత ధర్మాసనం తిరస్కరించింది. ఈ క్రమంలో ఈడీ పిటిషన్‌పై న్యాయస్థానం అభ్యంతరం వ్యక్తం చేసింది.

**'ఆర్టికల్ 32 వ్యక్తిగత హక్కులను కాపాడడానికే'**

వ్యక్తిగత హక్కులను కాపాడటానికి ఉద్దేశించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద రిట్ పిటిషన్?ను ఎలా దాఖలు చేస్తారని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్?లతో కూడిన ధర్మాసనం ఈడీని ప్రశ్నించింది. ఈ క్రమంలో ఈడీ తరఫున వాదిస్తున్న సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు పిటిషన్ ను ఉపసంహరించుకోవడానికి న్యాయస్థానం అనుమతిని కోరారు. ఈ సందర్భంగా ఈడీకి కూడా ప్రాథమిక హక్కులు ఉన్నాయని వ్యాఖ్యానించారు. దీంతో సుప్రీంకోర్టు మండిపడింది. ఈడీకి ప్రాథమిక హక్కుల ఉంటే, అది ప్రజల ప్రాథమిక హక్కుల గురించి కూడా ఆలోచించాలని వెల్లడించింది. ఆ తర్వాత పిటిషన్?ను వెనక్కు తీసుకునేందుకు అనుమతించింది.

**స్కామ్ ఏంటంటే?**

ఛత్తీస్?గఢ్?లో ప్రజా పంపిణీ వ్యవస్థలో కుంభకోణం 2015లో వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలో ప్రజా పంపిణీ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసేలా చూసే నోడల్ ఏజెన్సీ అయిన నాగ్రిక్ అపూర్తి నిగమ్ (%చీూచీ%) కార్యాలయాలపై 2015 ఫిబ్రవరిలో ఏసీబీ దాడులు చేసింది. రూ.3.64 కోట్ల విలువైన లెక్కల్లో చూపని నగదును స్వాధీనం చేసుకుంది. అలాగే బియ్యం, ఉప్పు నమూనాలలో నాణ్యత లేదని, అవి మానవ వినియోగానికి పనికిరానివిగా తేలింది. దీంతో ప్రజా పంపిణీ వ్యవస్థలో జరిగిన ఈ కుంభకోణం బయటపడింది. ఈ ఘటనపై 2019లో ఛత్తీస్?గఢ్ పోలీసుల ఆర్థిక నేరాల విభాగం, ఏసీబీ ఎఫ్ఐఆర్, ఛార్జిషీట్ దాఖలు చేశాయి. వీటి ఆధారంగా ఈడీ మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసింది.

ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న నాగ్రిక్ అపూర్తి నిగమ్ ఛైర్ పర్సన్ అనిల్ తుతేజా, ఎండీ శుక్లాకు న్యాయస్థానం ముందస్తు బెయిల్ కు మంజూరు చేసింది. ఈ క్రమంలో ముందస్తు బెయిల్ ను అనిల్ తుతేజా దుర్వినియోగం చేశారని ఈడీ ఆరోపించింది. ఈ మనీలాండరింగ్ కేసులో కొంతమంది నిందితులకు న్యాయపరమైన ఉపశమనం కల్పించడానికి ఛత్తీస్‌గఢ్‌లోని కొంతమంది రాజ్యాంగ కార్యనిర్వాహకులు హైకోర్టు న్యాయమూర్తితో సంప్రదింపులు జరుపుతున్నారని దర్యాప్తు సంస్థ ఇటీవల ఆరోపించింది. పీఎంఎల్ఏ కేసును ఛత్తీస్?గఢ్ నుంచి దిల్లీకి బదిలీ చేయాలని కోరింది. మనీలాండరింగ్ కేసులో కొంతమంది ఉన్నత స్థాయి నిందితులకు మంజూరు చేసిన ముందస్తు బెయిల్?ను రద్దు చేయాలని విజ్ఞప్తి చేసింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు కేసును బదిలీ చేయలేమని స్పష్టం చేసింది.

# ప్రతిపక్షాలకు కుటుంబ ప్రయోజనాలే ముఖ్యం : ప్రధాని మోదీ

అధికారాన్ని కోరుకునేవారు తమ సొంత కుటుంబాల వృద్ధిపైనే దృష్టి పెడతారని, తమ ప్రభుత్వం మాత్రం సమ్మిళిత అభివృద్ధి కోసమే పని చేస్తోందని విపక్షాలను ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యలు చేశారు. ఉత్తర్?ప్రదేశ్?లోని సొంత నియోజకవర్గమైన వారణాసిలో పర్యటించిన ప్రధాని, అక్కడ రూ.3,880కోట్ల విలువైన 44 గ్రామీణాభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రసంగించిన ప్రధాని మోదీ ప్రతిపక్ష పార్టీలపై ఈ మేరకు విమర్శలు చేశారు.

'దేశానికి సేవ చేయడంలో మా ప్రభుత్వం సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ మంత్రంతో ముందుకు సాగుతోంది. కానీ అధికారం దాహం కోసం ఆరాటపడే వారు రాత్రి, పగలు రాజకీయ ఆటలు ఆడుతున్నారు. జాతీ ప్రయోజనాలకు కాకుండా కుటుంబాల అభివృద్ధిపైనే దృష్టి పెడుతున్నారు. ప్రతిపక్షాలు పరివార్? కా సాథ్ పరివార్? కా వికాస్? అనే మంత్రంతోనే వ్యవహరిస్తున్నారు. ఈ రోజున భారత్? అభివృద్ధి, వారసత్వం అనే రెండింటితో కలిసి ముందుకు సాగుతోంది. అందుకు కాశీనే ఒక ఉదాహరణగా మారుతోంది. ఇక ఆయుష్మాన్ భారత్‌తో పేదలు అప్పులు చేయకుండా మెరుగైన వైద్యం లభిస్తోంది. మరోవైపు యువతకు క్రీడా రంగంలో వృద్ధి అవకాశాలను అందించడానికి మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వడానికి మేము మా శాయశక్తులా ప్రయత్నిస్తున్నాము. కానీ ఒలింపిక్స్‌లో మెరవాలంటే, యువత ఈరోజే నుంచే శిక్షణ ప్రారంభించాలి' అని ప్రధాని మోదీ అన్నారు.

ప్రధాని మోదీ ప్రారంభించిన ప్రాజెక్టుల్లో 130 తాగునీరు, 100 అంగన్వాడీ కేంద్రాలు, 356 లైబ్రరీలు, పాలిటెక్నిక్ కాలేజీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రోడ్లు, హాస్టళ్ల ఉన్నట్లు వారణాసి డివిజనల్ కమిషనల్ కౌశల్ రాజ్ శర్మ తెలిపారు. అంతేకాకుండా ముగ్గురు వృద్ధులకు ఆయుష్మాన్ కార్డులు, పాడిరైతులకు బోనస్‌లు అందజేశారు. అంతకుముందు వారణాసిలో ల్యాండ్ అవగానే అక్కడ 19 ఏళ్ల యువతిపై జరిగిన సామూహిక అత్యాచారం ఘటనపై పోలీసు కమిషనర్, డివిజనల్ కమిషనర్‌తో పాటు జిల్లా మెజిస్ట్రేటుతో ఆరా తీశారు. నిందితులపై సాధ్యమైనంత కఠినమైన చర్యలు తీసుకోవాలని, మరోసారి ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారికి ప్రధాని సూచించారు.

# వేలమ్మాళ్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ స్నాతకోత్సవం







**విల్లివాకం న్యూస్:** పంజెట్టిలోగల వేలమ్మాళ్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీలో 12వ కాన్వొకేషన్ శుక్రవారం కళాశాల క్యాంపస్‌లో ఘనంగా జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ బాలాజీ అందరికి స్వాగతం పలికి కళాశాల వార్షిక నివేదికను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ తన ప్రసంగంలో భారత అంతరిక్ష పరిశోధనలో విద్యార్థులకు ఉన్న అవకాశాలు, సౌకర్యాలను స్పష్టంగా ఎత్తిచూపారు. కష్టపడాల్సిన అవసరాన్ని, తన జీవితంలో తాను నడచిన బాటను చెబుతూ తన ప్రసంగంలో విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. అలాగే విద్యార్థులు తమ కెరీర్‌లో విజయం సాధించేందుకు సమతుల్యతతో పని చేయాలని అన్నారు. భారత ప్రభుత్వం అంతరిక్ష పరిశోధనల కోసం ప్రతి సంవత్సరం కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా 218 మంది గ్రాడ్యుయేట్లకు బ్యాచిలర్ డిగ్రీలు, అన్నా యూనివర్సిటీ పరీక్షలో ర్యాంక్ సాధించిన ఆరుగురు విద్యార్థులకు పట్టాలతో పాటు నగదు బహుమతులు, బంగారు నాణేలను అందజేశారు. హెక్సావేర్, వైస్ ప్రెసిడెంట్ భరత్ కందస్వామి ఇంజినీరింగ్ మరియు టెక్నాలజీ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. నేటి సంస్థలలో సవాళ్లు మరియు అవకాశాలను వివరించారు. విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, ప్రస్తుత పరిశ్రమల అభివృద్ధి రాబోయే కాలంలో భారీ మార్పులను తీసుకొచ్చే అవకాశం ఉందని ఆయన హైలైట్ చేశారు. అనంతరం పట్టభద్రులైన విద్యార్థులు తమ విధులను నిజాయితీగా నిర్వర్తిస్తూ దేశానికి సేవ చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీహరికోటలోని సతీష్ ధావన్ పరిశోధనా కేంద్రం డైరెక్టర్ ఎ. రాజరాజన్ పాల్గొని వేలమ్మాళ్ పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. వేలమ్మాళ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్, ఎం.వి. ముత్తురామలింగం డైరెక్టర్ ఎంవిఎం శశికుమార్, వేలమ్మాళ్ గ్లోబల్ హాస్పిటల్ డైరెక్టర్ ఎస్. సతీష్ కుమార్. కౌన్సెలర్లు కె. రజాక్, మరియు ఎం. వాసు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్. బాలాజీ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. ఎస్. సౌందరరాజన్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. ఎం.ఎస్. హేవంతేని, విభాగాధిపతులు, ఆచార్యులు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## ప్రజల దృష్టిని మళ్లించేందుకే డీఎంకే నీట్ అంశాన్ని లేవనెత్తుతోంది: అమిత్ షా



**అన్నానగర్ న్యూస్:** కేంద్ర హోం మంత్రి శుక్రవారం చెన్నైలో పాత్రికేయులతో సమావేశమయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నాడీఎంకే నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి 2026 ఎన్నికలను ఎదుర్కొంటుందని అన్నారు. దీంతో ఆయన అన్నాడీఎంకే–బీజేపీ పొత్తును నిర్ధారించారు. టీటీవీ దినకరన్ గురించి అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఓ. పన్నీర్ సెల్వం, అన్నాడీఎంకే అంతర్గత పార్టీ విషయాల్లో జోక్యం చేసుకోవాలని కోరుకోవడం లేదని అన్నారు. అలాగే, డీఎంకే నీట్ పరీక్ష అంశాన్ని లేవనెత్తుతూనే ఉందా? అనే ప్రశ్నకు అమిత్ షా స్పందిస్తూ.. "డిఎంకె ప్రభుత్వం సనాతన్, త్రిభాషావాదం, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాలను లేవనెత్తుతోంది'' అని అన్నారు. ప్రజల దృష్టిని మళ్లించడానికి వారు నీట్ మరియు నియోజకవర్గ పునర్వ్యవస్థీకరణ అంశాలను ఉపయోగిస్తున్నారు" అని ఆయన అన్నారు.

# 326 లైబ్రరీ భవనాలు ప్రారంభించిన స్టాలిన్




**విల్లివాకం న్యూస్:** మూడు వందల ఇరవై ఆరు లైబ్రరీ భవనాలను ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ ప్రారంభించారు. తమిళనాడు ప్రభుత్వం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఇలా పేర్కొంది. 2024-25 సంవత్సరానికి తమిళనాడు ప్రభుత్వ ఆర్థిక నివేదికలో, పిల్లలు, యువకులు మరియు యువతను ఆకర్షించడానికి ప్రభుత్వ గ్రంథాలయాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి 213 కోట్ల రూపాయల అంచనాతో ప్రత్యేక పథకాన్ని అమలు చేయనున్నట్లు ప్రకటించారు. పబ్లిక్ లైబ్రరీ డ్రైవ్ కింద పనిచేస్తున్న లైబ్రరీల కోసం 2023-2024లో రాష్ట్రాలకు మూలధన పెట్టుబడి కోసం ప్రత్యేక సహాయ పథకం కింద పబ్లిక్ లైబ్రరీల కోసం అదనపు భవనాలు ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించారు.

**పాఠశాల తరగతి గది భవనాలు:**

ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ తమిళనాడు అసెంబ్లీలో 110వ నిబంధన కింద పంచాయతీ యూనియన్ ప్రాథమిక మరియు మాధ్యమిక పాఠశాలలకు సుమారు రూ.800 కోట్ల అంచనా వ్యయంతో 6,000 కొత్త తరగతి గదులను నిర్మించనున్నట్లు స్టాలిన్ గతంలో ప్రకటించారు. ప్రభుత్వం విద్యపై దృష్టి సారించింది. ఈ ప్రాజెక్టును గ్రామీణ ప్రాంతాల్లో "పిల్లల–స్నేహపూర్వక పాఠశాల మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టు''గా ప్రవేశపెట్టారు. ప్రస్తుతం రాష్ట్రంలోని పలు జిల్లాలలో ఈ తరగతి గదులను ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో జ్వరంతో చికిత్స పొందుతూ 4 ఏళ్ల చిన్నారి మృతి

**- బంధువులు రోడ్డు దిగ్బంధం**



**గిండి న్యూస్:** కృష్ణగిరి జిల్లా అంశెట్టి సమీపంలోని కదుకునాథం గ్రామానికి చెందిన చిన్నదురై. అతని భార్య ప్రీతకు 4 సంవత్సరాల కుమారుడు ప్రశాంత్ ఉన్నాడు. ఈ పరిస్థితిలో, 30వ తేదీన, ప్రశాంత్ జారిపడి వారి ఇంటి మెట్లపై నుండి పడిపోవడంతో, అతని తల్లిదండ్రులు అతన్ని అంచెట్టి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు ఆ బిడ్డ కాలికి దెబ్బ తగిలిందని చెప్పి, దానికి కట్టు కట్టారు. తరువాత, పిల్లవాడు మళ్ళీ అస్వస్థతకు గురికావడంతో తెంకనికొట్టై ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. తరువాత, తదుపరి చికిత్స కోసం ధర్మపురి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తుండగా బాలుడు ప్రశాంత్ గుండెపోటుతో మరణించాడు. దాంతో వైద్యులు అతన్ని ప్రైవేట్ అంబులెన్స్‌లో స్వగ్రామానికి పంపించారు. వైద్యులు కూడా చిన్నారి మృతదేహాన్ని పట్టణంలోకి వెళ్లకుండా నేరుగా స్మశానవాటికకు తీసుకెళ్లాలని సూచించారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే చిన్నారి చనిపోయిందని ఆరోపిస్తూ, వైద్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ చిన్నారి బంధువులు అంచెట్టి బస్ స్టాప్ ప్రాంతంలో అంబులెన్స్‌లో చిన్నారి మృతదేహాన్ని తీసుకుని రోడ్డు దిగ్బంధనం చేశారు. సమాచారం అందుకున్న అంచెట్టి తహశీల్దార్ గోకుల్, తేంకనికోట్టై డిఎస్పీ ఆనందరాజ్, జిల్లా ఆరోగ్య అధికారి రమేష్ కుమార్, అంచెట్టి ఇన్స్పెక్టర్ పంకజం నిరసనకారులతో చర్చలు జరపడానికి వెళ్లారు. అనంతరం బంధువులు రోడ్డు దిగ్బంధనను విరమించుకుని, చిన్నారి మృతదేహాన్ని ఖననం చేయడానికి చెదరగొట్టారు. దీంతో ఆ ప్రాంతంలో కొద్దిసేపు గందరగోళం నెలకొంది..

# కోయంబత్తూరులోని సోమనూరులో పవర్ లూమ్ కార్మికులు నిరాహార దీక్ష చేస్తున్నారు.

**అన్నానగర్ న్యూస్:** కోయంబత్తూర్ మరియు తిరుప్పూర్ జిల్లాలలో సోమనూర్, కరణ్‌పేటై, పల్లడం, మంగళం, అవినాశి మరియు టెక్కలూర్‌తో సహా ప్రదేశాలలో పవర్ లూమ్ పరిశ్రమ ఒక ముఖ్యమైన పరిశ్రమ. ఈ ప్రాంతంలో దాదాపు లక్షా 25 వేల పవర్ లూమ్‌లు మరియు 10 వేల పవర్ లూమ్ వర్క్‌షాప్‌లు ఉన్నాయి. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మంది ఉపాధి పొందుతున్నారు. ఈ పరిస్థితిలో, కోయంబత్తూరు మరియు తిరుప్పూర్ జిల్లాల్లో వేతనాల కోసం నేసే పవర్ లూమ్‌లు వస్త్ర తయారీదారుల నుండి వేతన పెంపుదల, చట్టబద్ధంగా అమలు చేయగల వేతన పెంపుదల అమలు మరియు విద్యుత్ ఛార్జీల పెంపు మరియు ధరల పెరుగుదలకు పరిష్కారాలను కనుగొనాలని డిమాండ్ చేస్తూ సమ్మెలో నిమగ్నమై ఉన్నారు. అధికారులతో చర్చలు సంతృప్తికరమైన ముగింపుకు రాలేకపోయినప్పటికీ నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ పరిస్థితిలో, ఈ సమస్య పరిష్కారం కోరుతూ పవర్ లూమ్ కార్మికులు నేటి నుండి 15వ తేదీ వరకు 5 రోజుల పాటు నిరాహార దీక్ష చేయనున్నట్లు ప్రకటించారు. దీని ప్రకారం, కోయంబత్తూరు మరియు తిరుప్పూర్ జిల్లాల్లో వేతనాల కోసం నేసే పవర్ వీవర్స్ అసోసియేషన్ల సమాఖ్య తరపున నిరాహార దీక్ష ప్రారంభించబడింది. కోయంబత్తూరులోని సోమనూర్‌లోని యూనియన్ బ్యాంక్ ముందు నిరాహార దీక్ష చేపట్టారు. సోమనూర్, అవినాశి, టెక్కలూరు, పుదుపాళయం, పెరుమానల్లూర్, కన్నంపాళయం తదితర ప్రాంతాలకు చెందిన పవర్ లూమ్‌లు



ఇందులో పాల్గొన్నారు. ఈ నిరసనలో, 2022లో నిర్ణయించిన కాంట్రాక్టు వేతనంలో విద్యుత్ ఛార్జీల పెరుగుదల మరియు ధరల పెరుగుదలను పరిగణనలోకి తీసుకుని కొత్త వేతన పెంపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంకా, వస్త్ర తయారీదారులు ఒప్పంద వేతన పెంపును చెల్లింపును తగ్గించకుండా లేదా తగ్గించకుండా చట్టపరమైన రక్షణతో అమలు చేయాలని మరియు రాష్ట్ర మరియు జిల్లా యంత్రాంగాలు జోక్యం చేసుకుని పరిష్కారం కనుగొనాలని కోరారు. ఈ విషయంలో, అన్ని వస్త్ర తయారీదారులు త్రైపాక్షిక చర్చలలో పాల్గొని వేతనాలు పెంచాలని విద్యుత్ నేత భూపతి అన్నారు. రూ.కు పైగా విలువైన వ్యాపారం. గత 22 రోజులుగా జరుగుతున్న నిరసనల కారణంగా 600 కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. లక్షలాది కడా వస్త్రాలు నిలిచిపోయాయని ఆయన అన్నారు. శుక్రవారం ప్రారంభమైన నిరసన 15వ తేదీ వరకు కొనసాగనుంది.

# నైనార్ నాగేంద్రన్ తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక



**అన్నా నగర్ న్యూస్:** దేశవ్యాప్తంగా 19 రాష్ట్రాల్లో కొత్త నాయకత్వాన్ని ఏర్పాటు చేయడంలో భాగంగా, తమిళనాడు బీజేపీకి కూడా కొత్త అధ్యక్షుడిని నియమించేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో చెన్నై వనగరంలోని శ్రీవారు వెంకటజలపతి ప్యాలెస్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నిక కోసం నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ, ఒక్క నామినేషన్ మాత్రమే వచ్చింది. నైనార్ నాగేంద్రన్ తన పిటిషన్‌ను సమర్పించగా, ప్రముఖ బీజేపీ నేతలు అన్నామలై, పొన్. రాధాకృష్ణన్, హెచ్. రాజా, వనతీ శ్రీనివాసన్ తదితరులు సిఫార్సు చేశారు. పార్టీ పరంగా ఇతరులకు అవకాశం ఇవ్వకుండా, నాగేంద్రన్‌కు మాత్రమే నామినేషన్ వేసే అవకాశం ఇవ్వడంతో, ఆయన ఎన్నిక ఏకగ్రీవంగా ముగిసింది. దీంతో ఆయన తమిళనాడు బీజేపీ 13వ అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. నామినేషన్ అనంతరం విలేకరులతో మాట్లాడిన నాగేంద్రన్, "పార్టీ మార్గదర్శకాలకు అనుగుణంగా నేను నామినేషన్ వేసాను" అని తెలిపారు. 10 సంవత్సరాలుగా సభ్యత్వం ఉన్నవారికే పోటీ చేయవచ్చునే నిబంధనపై స్పష్టత కోరారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 12న గ్రాండ్ ఈవెంట్ నిర్వహించనున్నట్లు సమాచారం. వనగరంలోని శ్రీవారి మండపంలో జరిగే ఈ కార్యక్రమంలో 1,700 మందికి పైగా పాల్గొననున్నారని చెబుతున్నారు. జాతీయ ఎన్నికల కమిషనర్ కిషన్ రెడ్డి నేతృత్వంలో నాగేంద్రన్ అధ్యక్షతను అధికారికంగా ప్రకటించనున్నారు.




**(వేలూరు)**

వేలూరు పడమర రోటరీ సంఘం ఆధ్వర్యంలో సంప్రదింపుల సమావేశం శుక్రవారం ఉదయం వేలూరు లో జరిగింది ఇందులో ముఖ్యఅతిథిగా రోటరీ జిల్లా గవర్నర్ రాజన్ బాబు పాల్గొని సభ్యులకు పలు సలహాలు సూచనలు అందజేశారు కార్యక్రమంలో 2024u25 రోటరీ అధ్యక్షులు జోసఫ్ కెనడి కార్యదర్శి మురళి కుమార్ కోశాధికారి బాబు కుమార్ రోటరీ సభ్యులు జీకే మోహన్ నిర్వాహకులు సభ్యులు పాల్గొన్నారు



**(వేలూరు)** తిరుపత్తూరు జిల్లా ఆంబూరు పట్టణంలో రాజా హెల్త్ కేర్ డాక్టర్ ఆస్టిన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి నిరుపేదలకు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు ఆయనను వేలూరు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాజీ కార్పొరేటర్ పి పి చంద్రప్రకాష్ సాల్వో సన్మానించి అభినందించారు

# వరల్డ్ హోమియోపతి దినోత్సవ వేడుకలు

**-మంత్రి శేఖర్‌బాబు అధికారులకు సలహాలు**



**విల్లివాకం న్యూస్:** సైన్స్ పార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వచ్చిన మంత్రి శేఖర్‌బాబు అధికారులకు సలహాలు ఇచ్చారు. మెట్రోపాలిటన్ చెన్నై కార్పొరేషన్ విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో ఇలా ఉంది. హిందూ, ధర్మాదాయ శాఖ మంత్రి పి.కె.శేఖర్‌బాబు శుక్రవారం తిరువిక అర్బన్ జోన్, పెరంబూర్ మురసోలి మారన్ పార్క్, వార్డు-74 మెట్రోపాలిటన్ చెన్నై కార్పొరేషన్ క్యాపిటల్ ఫండ్ కింద రూ. 5.75 కోట్ల అంచనా వ్యయంతో స్టెమ్ పార్క్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి, పనులను పరిశీలించి అధికారులకు సలహాలు ఇచ్చారు.

# పొన్ముడి ప్రసంగానికి వానతి శ్రీనివాసన్ ఖండన



**విల్లివాకం న్యూస్:**
మంత్రి పొన్ముడి ప్రసంగాన్ని వానతి శ్రీనివాసన్ తీవ్రంగా ఖండించారు. కోయంబత్తూరు దక్షిణ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే వానతి శ్రీనివాసన్ విడుదల చేసిన ఒక ప్రకటనలో ఇలా ఉంది. చెన్నైలో జరిగిన తండై పెరియార్ ద్రావిడర్ కజగం కార్యక్రమంలో డీఎంకే డిప్యూటీ జనరల్ సెక్రటరీ, అటవీ శాఖ మంత్రి కె. పొన్ముడి మాట్లాడుతూ.. పడుపు వృత్తి మహిళ, క్లయింట్ మధ్య జరిగిన సంభాషణను హిందూ, శైవ, వైష్ణవ మతాల పవిత్ర చిహ్నాలతో పోల్చడం విస్మయకరం. మంత్రి పొన్ముడి ఏం మాట్లాడారో బయట చెప్పలేనంత జుగుప్సాకరంగా ఉంది. ఇది అత్యంత ఖండించదగినది. ఇంత నీచంగా మాట్లాడిన పొన్ముడికి ఏ పదవిలో ఉండే అర్హత లేదు. కానీ, ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్‌ను మంత్రి పదవి నుంచి తప్పించకుండా, డీఎంకే డిప్యూటీ జనరల్ సెక్రటరీ పదవి నుంచి తప్పించి తమిళనాడు ప్రజలను మోసం చేయాలనుకుంటున్నారు. డీఎంకే డిప్యూటీ జనరల్ సెక్రటరీ పదవికి అర్హత లేని వ్యక్తి మంత్రి పదవి ఎలా చేపడతారు? కాబట్టి పొన్ముడిని వెంటనే అటవీ శాఖ మంత్రి పదవి నుంచి తప్పించాలి. మంత్రి పొన్ముడి ప్రసంగం పట్ల ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ నిజంగానే మనస్తాపానికి గురైతే ఆయనను పార్టీ నుంచి తప్పించాలి అని కోరారు.

# తమిళనాడు రాజకీయాల్లో నూతన మలుపు

**-అన్నాడీఎంకేతో బీజేపీ చేతులు కలిపింది**





**చెన్నై:** తమిళనాడు రాజకీయాల్లో భారీ మార్పుకు బీజం పడింది. భవిష్యత్తు అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా, అన్నాడీఎంకేతో బీజేపీ చేతులు కలిపింది. ఈ కీలకమైన ప్రకటనను కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెన్నైలో మీడియాతో మాట్లాడుతూ వెల్లడించారు. 2026లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకేతో కలిసి పోటీ చేస్తామని ఆయన స్పష్టంగా చెప్పారు. చెన్నైలో జరిగిన సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై, అన్నాడీఎంకే నాయకుడు పళనిస్వామి పాల్గొన్నారు. ఎన్నికల పోరులో అన్నాడీఎంకే నాయకుడు పళనిస్వామినే తమ కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటిస్తున్నట్టు అమిత్ షా తెలిపారు. ఎన్డీయే కూటమి రాష్ట్రంలో గణనీయమైన విజయాన్ని సాధించి, పరిపాలనలోకి రానుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సీట్ల పంపకం, ఇతర అంశాలపై త్వరలో నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. అన్నాడీఎంకే అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునే ఉద్దేశం తమకు లేదని కూడా అమిత్ షా స్పష్టం చేశారు

# సామ్యూల్ హానిమాన్ 270వ జన్మదిన వేడుకలు






**విల్లివాకం న్యూస్:**
భారత ప్రభుత్వం ఆయుష్ మంత్రిత్వ శాఖలోని సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి అసిస్టెంట్ డైరెక్టర్, రిటైర్డ్ డాక్టర్ కొల్లి రాజు ఎం.డి శుక్రవారం చెన్నై, పోరూరులోని వెంకటేశ్వర హోమియోపతి మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో హోమియోపతి వ్యవస్థాపకుడు డాక్టర్ క్రిస్టియన్ ఫ్రైడ్ రిచ్ సామ్యూల్ హానిమాన్ 270వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని వెంకటేశ్వర హోమియోపతిక్ మెడికల్ కాలేజ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎ.శకుంతల ప్రారంభించారు. చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ కార్తీక సమావేశానికి అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వెల్బర్ట్ దాస్ బ్రిట్టో అన్ని ఏర్పాట్లు చేశారు. ఎస్ఆర్ఎం మెడికల్ కాలేజ్ కాట్టంగోలత్తూర్ నుండి డాక్టర్ జె.మిథున్ కుమార్ ఎం.ఎస్. జనరల్ ముఖ్య అతిథిగా పాల్గొని శస్త్రచికిత్స విధానాలపై ఉపన్యాసం ఇచ్చారు. డాక్టర్ కొల్లి రాజు ఆయుష్ మంత్రిత్వ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రిటైర్డ్ సిసిఆర్ హెచ్ మరియు కన్సల్టెంట్ హోమియోపతి హెచ్ ఆర్ఐడి చెన్నై, గౌరవ అతిథిగా పాల్గొని, సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి కార్యకలాపాలు, భారత ప్రభుత్వం ఆయుష్ మంత్రిత్వ శాఖ మరియు భారతదేశంలో హోమియోపతి అభివృద్ధిపై ఉపన్యసించారు. వెంకటేశ్వర హోమియోపతిక్ మెడికల్ కాలేజీ చెన్నై, ఫ్యాకల్టీ డాక్టర్ వి మిథున్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఒంటిమిట్ట శ్రీ సీతారాముల కళ్యాణ పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సీఎం



ఒంటిమిట్ట శ్రీ సీతారాముల కల్యాణ వేడుక సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి నారా భువనేశ్వరితో కలసి సమర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంప్రదాయ పంచెకట్టులో ఆలయ ప్రవేశం చేశారు. శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏకశిలా నగరి కోదండరామ స్వామి వారిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీ సమేతంగా దర్శనం చేసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులకు వేద పండితులు, అర్చకులు, టిటిడి దేవస్థాన సిబ్బంది, అధికారులు ఆలయ సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. వేద పండితులు ఒంటిమిట్ట కోదండ స్వామి ఆలయ ప్రసిద్ధి గురించి ముఖ్యమంత్రికి వివరించారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం రంగ మండపంలో ముఖ్యమంత్రి దంపతులకు అర్చకులు వేద ఆశీర్వాదం చేశారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం ముఖ్యమంత్రి దంపతులకు తిరుమల వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహించే కల్యాణ వేదిక వద్దకు తరలివవెళ్ళారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, లోక్ సభ సభ్యులు సీఎం రమేష్,టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడు,టిటిడి ఈఓ శ్యామల రావు,జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, టిడిపి పులివెందుల ఇంచార్జ్ బీటెక్ రవి,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను చైతన్యవంతులుగా చేయడానికి డ్వాక్రా సంఘాలను ఏర్పాటుచేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దక్కింది

**-టిడిపి ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి**



పుంగనూరులో బడుగు బలహీనవర్గాల మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ తరగతులను ప్రారంభించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి జిల్లా రామచంద్రారెడ్డి పాల్గొన్నారు, సందర్భంగా ఆయనకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు ,ఆయన కార్యక్రమానికి రావడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున టపాకాయలు పేల్చి గజ మాలలు వేసి చల్లా రామచంద్రారెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ ఆయనకు ఘన స్వాగతం పలికారు ,సందర్భంగా ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో మహిళలు ప్రతిభావంతులు కావడానికి మహిళలు శక్తివంతంగా తయారు కావాలని ఎంతో మంచి ఉద్దేశంతో మన ప్రియతమ నాయకులు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మహిళల కోసం డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి వారిని అన్ని విధాల ఆర్థికంగా ఆదుకోవడానికి ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి దక్కుతుందన్నారు, తద్వారా మహిళలు ఎంతో చైతన్యవంతులైనారని అదేవిధంగా మహిళలు ఎవరిపైనా ఆధారపడకుండా స్వశక్తితో బ్రతకడానికి కుట్టుమిషన్ ల శిక్షణలు ఇచ్చి వారికి ఉచితంగా కుట్టు మిషన్లను ఇచ్చే కార్యక్రమాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఎందుకు సంబంధించి ఈ అవకాశాన్ని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమం అనంతరం పుంగనూరు ట్రావెల్స్ బంగ్లా నందు పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుల తో సమావేశమై వారి నుండి వినతులు అందుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు సందర్భంగా అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజలకు గ్రామాలకు ఏ సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించడం జరిగింది ఈ కార్యక్రమంలో పుంగనూరు పట్టణ అభివృద్ధి కమిటీ నాయకులు సి.వి.రెడ్డి , శ్రీకాంత్ , రామకృష్ణంరాజు , ప్రకాష్ సయ్యద్ సుహేల్ బాషా , పుంగనూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డి , క్లస్టర్ ఇంచార్జ్ గంగాధర్ , జిల్లా సాంస్కృతిక శాఖ ప్రధాన కార్యదర్శి అప్పిరెడ్డి యాదవ్ , సీనియర్ నాయకులు వెంకట ముని యాదవ్, చదల్ల వెంకటరెడ్డి , డాక్టర్ సురేష్ యాదవ్ , చలపతి నాయుడు , మాజీ కౌన్సిలర్ చంద్ర, సుబ్రహ్మణ్యం రాజు , చౌడేపల్లి మండల అధ్యక్షుడు రమేష్ రెడ్డి (చిట్టిబాబు ) , బోయకొండ సుబ్బు , గణేష్ యాదవ్ , సోమల మండల నాయకుడు శ్రీనివాసులు నాయుడు , పుంగనూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బాలినేని కవిత , పుంగనూరు తాసిల్దార్, ఎంపీడీవో మరియు వీఆర్వోలు పంచాయతీ సెక్రటరీలు ,అన్నదాత రవి ,చల్లా రామచంద్రారెడ్డి పిఎ గోవర్ధన్ , మాజీ ఎంపీటీసీ గంగులప్ప , వెంకటరమణ , మాజీ సర్పంచ్ వెంకటరమణ యాదవ్ , మైనార్టీ నాయకులు సద్దాం హుస్సేన్ , షామీర్ భాష , ఖలీల్ భాష , అబ్బాస్ , జనసేన పార్టీ నాయకులు , మరియు అధిక సంఖ్యలో మహిళలు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎస్సీ ఎస్టీ సమస్యలను వెంటనే పరిష్కారం




జిల్లాలో ఎస్సీ ఎస్టీ లకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కారం చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్ సమావేశం హాల్ నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి నిఘా మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం లో జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, డిఆర్ఓ మోహన్ కుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికారత అధికారి జి.చిన్నయ్య పాల్గొన్నారు. ఈ సమావేశంలో గత సమావేశంలో సభ్యులు తెలిపిన సమస్యలు వాటికి సంబంది న తీసుకున్న చర్యలు తో పాటుగా ఈ సమావేశంలో డి వి యం సి సభ్యులు మరియు ఇతరులు సభ్యులు సభ దృష్టి కి తెచ్చిన సమస్యల పై జిల్లా కలెక్టర్ చర్చించారు. డి వి యం సి సభ్యులు మాట్లాడుతూ పుంగనూరు పట్టణంలోని గిరిజన గురుకుల బాలికల వసతి గృహంలో113 మంది బాలికలు ఉన్నారని. నాలుగు మరుగుదొడ్లు మాత్రమే ఉ ండటంతో బాలికలు ఇబ్బందు పడుతున్నారని.అదనంగా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని, పూనూరు మండలం పరిధిలో ఎస్టీ కాలని వద్ద వయోవృద్ధుల కోసం అనాధశ్రమ నిర్వహించడం జరుగుతుందని దానికోసం ఐదు ఎకరాలు భూమిని మంజూరు చేయాలని, ఎస్టీలకు సంబంధించి ఎరుకుల సుగాలి యానాది నక్కల వాళ్ళ సాంప్రదాయా కళాకారుల కు పెన్షన్లు మంజూరు చేయాలని,సోమల,సదుం మండలాల్లో యానాదుల అనుభవం లో ఉన్న భూములు అగ్రకులాలు వారి ఆక్రమించుకున్నారని, వీరిపై దౌర్జన్యాలు చేస్తున్నారని దీనిపైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గారికి విన్నవించారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు, డీఎస్పీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు డివిఎంసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాకాని నువ్వు మారాలి.

**-ప్రజలకు సేవ చేయడం నేర్చుకో.**
**- కాకానిపై జాలి పడ్డ సోమిరెడ్డి**
**- ఏ.ఎం.సి ప్రమాణస్వీకారం సభలో మాట్లాడిన ఎస్. చంద్రమోహన్ రెడ్డి.**



కాకాని గోవర్ధన్ రెడ్డి నువ్వు మారి ప్రజలకు సేవ చేసి భార్యాబిడ్డలకు సంతోషంగా ఉండమని సర్వేపల్లి ఎమ్మెల్యేసోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిహితవు చెప్పారు. వెంకటాచల మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో శుక్రవారం సాయంత్రం సర్వేపల్లి నియోజకవర్గ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎక్కడికి పరారయ్యావు ఎక్కడ దాక్కున్నావ్ ఎన్ని రోజులు దాక్కుకుంటావ్ అంటూ సోమిరెడ్డి వ్యంగ్యాస్త్రాలు విసిరారు. సర్వేపల్లి నియోజకవర్గంలో నువ్వు చేసిన అక్రమాల చిట్టాను అంతా ఇంతా కాదని వాటికి మూల్యం చెల్లించుకోవాల్సిన టైం వచ్చిందని హెచ్చరించారు. భూదందా కోర్టు కేసులు అక్రమాలపై సోమిరెడ్డి ఏకధాటిగా ధ్వజమెత్తారు. తాను 20 ఏళ్లపాటు ఓడిపోయినప్పటికీ ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల సమస్యల కోసం పోరాడానని చెప్పారు. తనపై వై. కా. పా ప్రభుత్వంలో 17 కేసులు పెట్టిన తాను పారిపోలేదని చెప్పారు. వాకాడు లో అప్పటి ముఖ్యమంత్రి జనార్దన్ రెడ్డి ఉద్యమం చేశానని గుర్తు చేశారు. ఆనాడు నేలలు జనార్దన్ రెడ్డి తనపైకి రావాలిని ఆకాంక్షించాడని,అభినందించాడని చెప్పారు. వైయస్ రాజశేఖర్ రెడ్డిలో అసెంబ్లీలో వెలదీశానని టవర్ల కోసం వైఎస్ రాజశేఖర్ రెడ్డికివెళ్లి పోరాడేనని తెలిపారు. ఇలాగ ప్రజల మధ్యలో గెలిచినా ఓడిన వప్రజల కోసం బతికానని,ఏనాడు డబ్బు కోసం కక్కుర్తి పడలేదని తెలిపారు. ఈ సభలోనుడా చైర్మెన్ పెళ్ళాకూరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ తాను చచ్చినా బతికినా ఎప్పుడూ తెలుగుదేశం పార్టీలో బాలకృష్ణ అభిమానిగా ఉంటానని నొక్కి వక్కాణించారు. నాకు పదవులు ముఖ్యం కాదని బాలకృష్ణ అభిమానమే ముఖ్యమని తెలిపారు.ముందుగా సర్వేపల్లి జనసేన ఇంచార్జ్ సురేష్ నాయుడు కాకాని చేసిన అక్రమాలు సభలో తూర్పు ఆరబట్టారు. ఏఎంసి చైర్మన్గా ప్రమాణశాఖ చేసిన అనంతరం గాలి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తాను సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వీరాభిమాని చెప్పారు. నాకు ఈ పదవి ఇచ్చిన అన్న సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రుణం తీర్చు కుంటానని ఈ పదవికి వన్నె తెస్తానని సభలో చెప్పారు. ఈ సమావేశంలో తిరుపతి పార్లమెంటు ఇంచార్జ్ రాధాకృష్ణ నాయుడు ప్రసంగించారు. వేదికపై టిడిపి నాయకులు దొడ్డపనేని రాజా నాయుడు. కనుపూరు కాలువ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ వర్ధినేని మస్తాన్ నాయుడు. సొసైటీ అధ్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య.వెంకటాచలం తెలుగుదేశం పార్టీ నాయకుడు కుంకాల నాగేంద్ర. మావిళ్ళపల్లి శ్రీనివాసులు నాయుడు.తోటపల్లి గూడూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు. పొదలకూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు,టి.మస్తాన్ బాబు. ముత్తుకూరు టిడిపి నేత ఈదురు రామ్మోహన్ రెడ్డి. ముని రెడ్డి.మనుబోలు నీటి సంఘ అధ్యక్షులు పచ్చిపాల రామిరెడ్డి. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాయపాటి కిరణ్ కుమార్.. జిల్లా కార్యదర్శి నూనె లక్ష్మయ్య యాదవ్. ఏఎంసీ వైస్ చైర్మన్ అరుణమ్మ. మాజీ ఎంపీపీ చేరెడ్డి పట్టాభిరామిరెడ్డి. ముంగర విజయ భాస్కర్ రెడ్డి.కె.మధు నాయుడు. కలికి వేణు రెడ్డి. కె.మురళి నాయుడు. శివుడు రాజా గౌడ్ పూండ్ల రామ్మోహన్ రెడ్డి. కలికి రమేష్ రెడ్డి. చల్లగిరి ప్రసాద్. పచ్చిపాల చంద్రశేఖర్ రెడ్డి దండు చంద్రశేఖర్ రెడ్డి.ట కసిరెడ్డి సునీల్ రెడ్డి. ఎరటపల్లి మహేంద్రట చిన్న.ఊదువూరు శేషారెడ్డి. కసిరెడ్డి సునీల్ రెడ్డి. బాబు రెడ్డి. .అల్లారెడ్డి రవీందర్ రెడ్డి. యం.రఘు రామయ్య. యాళ్ల యానాది నాయుడు.. పొట్టేళ్ల ప్రసాద్. పొట్టేళ్ల మస్తాన్. కె. రామకృష్ణ. ఉ డతా విజయ్ సుధీర్ మాసుమ్ సాహెబ్..ఏఎంసీ సభ్యులు బోలా శ్రీనివాసులు ఉడతా హరిబాబు యాదవ్. ఎం.ధనుంజయ రెడ్డి. మణ్ణి.జనసేన పార్టీ నుండి వాణి భవాని. మనుబోలు మండల జనసేన అధ్యక్షులు పి ప్రసాద్.ఎస్కే జకీర్. ఏఎంసీ కమిటీ సభ్యులు కూటమి నాయకులు పాల్గొన్నారు.